దినసరి కార్మికులకు కనీస వేతనం పెంపుదల : కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ప్రభుత్వ శాఖల నియంత్రణలో, పాక్షిక ప్రభుత్వ నియంత్రణలో పనిచేసే ఎన్ఎంఆర్, డైలీ వేజెస్ కార్మికులకు వేతనాలను పెంచుతూ కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ నిర్ణయం తీసుకున్నారు. పెంచిన ఈ వేతనాలు 2024 జూలై 1 నుండి 30 జూన్ 2025 వరకు అమలవు తాయని తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి వేతనాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలో గత ఏడాది ధరలను పరిశీలించి ఈ ఏడాది అంతకన్నా10.12 శాతాన్ని పెంచుతూ కమిటీ నిర్ణయం తీసుకుంది. అన్ స్కిల్డ్ వారికీ రూరల్ లో రూ.465 లు, అర్బన్ లో 485లుగా నిర్ణయించారు. సెమిస్కిల్డ్ కార్మికులకు రూరల్ లో 560లు, అర్బన్ లో 590లుగా చేసారు. స్కిల్డ్ కార్మికులకు రూరల్ లో 680, అర్బన్ లో 700లు, హైలీ స్కిల్డ్ వారికీ రూరల్ లో 850లు, అర్బన్ లో 910లుగా నిర్ణయించారు. సమావేశం లో జిల్లా ప్రణాళికా అధికారి బాలాజీ, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎస్.సుబ్రహ్మణ్యం , ఆర్అండ్‌బి ఈఈ ఎం. జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు అందజేత

ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం, పుత్సల వీధి ప్రాంతానికి చెందిన కొల్లి పార్వతి ఇటీవల ప్రమాదానికి గురై తన రెండు కాళ్ళు విరిగిపోవడం వల్ల స్థానికులు, బంధువుల సహాయంతో శస్త్రచికిత్స చేసుకోవడం జరిగింది. పేద కుటుంబానికి చెందిన వీరి తరపున స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.1,15,000/- లను "ముఖ్యమంత్రి సహాయనిధి" నుండి మంజూరు చేస్తూ చెక్కును పంపించడం జరిగింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజయనగరమునకు సంబంధించి మొదటసారిగా వచ్చినచెక్కును శనివారం విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు బాధితురాలు కొల్లి పార్వతికి అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అటు వరద బాధితులకు ఎన్నడూ లేనివిధంగా నష్టపరిహారం అందించడమే కాకుండా, బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ఆరోగ్య పరిస్థితుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవారిని "ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనా సమర్థతకు, సహృదయతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

గృహ నిర్మాణ శాఖ ఏఇ ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలం లోని లబ్ధిదారులు గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని గృహ నిర్మాణశాఖ ఏ.ఇ. బి ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన రంగాపురం లే అవుట్ ను సందర్శించి పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో వివిధ దశలలో నిర్మాణాలు పూర్తి కాకుండా 242 గృహాలు నిలిచిపోయాయని వీరికి ప్రభుత్వం నుంచి పూర్తి చేయడానికి కావలసిన సిమెంటు , ఇనుము, ఇసుక, ఇటుక, వంటి సామాగ్రి లబ్ధిదారులకు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలిపారు ఈ నిర్మాణాలు వచ్చే ఏడాది మార్చి 31 లోపు పూర్తి చేయకపోతే రద్దు చేయబడతాయని ఆయన తెలిపారు. ఏ కారణాలు వలన నిర్మాణాలు పూర్తి కాకుండా నిలిచిపోయాయని తెలుసుకోని ఆయా లబ్ధిదారులకు అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార మహోత్సవాలకు విశేష స్పందన

ఐసిడిఎస్ సిడిపిఓ జాగాను విజయలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం, పట్టణ పరిధిలో అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగనవాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న పౌష్టికా హారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ జాగాన విజయలక్ష్మి పిలుపునిచ్చారు. అంగనవాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు ఆయా కేంద్రాల నిర్వహకులు పౌష్టికాహారాన్ని తీసుకునేలా సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా అవగాహన కల్పించాలని కోరారు. అందులో భాగంగానే శనివారం పోషకాహార మాసోత్సవాల సందర్భంగా ఇందిరమ్మ కాలనీ.ఆకుల తల్లి వీధి.పిరిడి. దెబ్బ గుడ్డి వలస. పెంట గ్రామంలో కిషోర్ బాలికలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. కార్యాలయంలో సెకండ్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ సమావేశం జరిపి. ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నెక్కెన కృష్ణవేణి , ఆయా కేంద్రాల కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ల వరద బాధితులకు రూ.25వేలు సాయం



విశాలాంధ్ర-విజయనగరం : వరద బాధితులకు ముగ్గురు దాతలు తరపున రూ.25వేలు విలువచేసే మూడు చెక్కు లను శృంగవరపుకోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు అందజేశారు. అరిగి రమేష్‌నాయుడు రూ.10,000, జి.అరుణ (కరస్పాండెంట్, శ్రీవాసవి ఛారిటబుల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎస్.కోట) రూ.5,000, రామకృష్ణ (పరమహంస ఎడ్యుకేషనల్ సొసైటీ) రూ.10,000 విరాళంగా ఇచ్చారని ఎంఎల్ఏ లలితకుమారి తెలిపారు. దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే అదితి రూ.4.89 లక్షల విరాళం అందజేత

విశాలాంధ్ర-విజయనగరం: వరద బాధితులకు రూ. 4,89,481 విలువైన చెక్కులని దాతలు తరపున విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు అందజేశారు. ఈ మొత్తంలో గంటా రవి రూ.20 వేలు, జమ్ము గ్రామస్తులు రూ. 62,365, పరిణీతి శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.50 వేలు, బాలాజీ వాకర్స్ క్లబ్ రూ.25,116, న్యూ హెచ్ఎంసి విజయ నగరం మిని ట్రక్ ఓనర్స్ & వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.12,000, డివిఎస్ఎ రామరాజు రూ.10,000, ఎపి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రూ.2 లక్షలు, అవనాపు విజయ్, భార్గవి రూ.50,000, ప్రదీప్ నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ రూ.60,000 అందజేసినట్లు ఎంఎల్ఏ తెలిపారు. వరద బాధితుల కోసం ఇప్పటివరకు రూ.7,71,916 అందజేసినట్లు అదితి వివరించారు. విశాల హృదయంతో ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో విరాళాన్ని అందజేసిన దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

హైకోర్టు న్యాయమూర్తులను కలసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన ఇద్దరు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శనివారం జిల్లా పర్యటనకు వచ్చారు. వారితో కలెక్టర్ భేటీ అయ్యారు. జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణచక్రవర్తి కూడా పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్

జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

పిఎం సూర్యఘర్ యోజనపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం : ప్రతీ ఇంట్లో సౌర విద్యుత్ వినియోగించుకొనే విధంగా వినియోగదారులను చైతన్యపరచాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ కోరారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అమలుపై తమ ఛాంబర్లో శనివారం సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా పథకం అమలును సమీక్షించారు. ఇప్పటివరకు 207 దరఖాస్తులు రాగా, 175 ఇళ్లకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. జెసి సేత మాధవన్ మాట్లాడుతూ, ఈ పథకంపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ, టిడ్కో, పంచాయితీరాజ్, మున్సిపాల్టీలు సమన్వయంతో పనిచేసి పథకాన్ని అందరికీ వర్తింపజేయాలని సూచించారు. ముఖ్యంగా గృహ నిర్మాణ, టిడ్కో అధికారులు పథక లబ్దిదారులకు అవగాహన కల్పించి, తమ ఇళ్లకు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకొనేలా చూడాలని జెసి ఆదేశించారు. పట్టణ ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, వినియోగదారులను చైతన్యపరచాలని చెప్పారు. నాణ్యమైన ఫలకాలను వినియోగించేలా, నిర్వహణా లోపాలు లేకుండా సేవలను అందించేలా, లబ్దిదారులకు సబ్సిడీ వీలైనంత వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు కాంట్రాక్టర్లు లేఖ రాయాలని జెసి సూచించారు. సకాలంలో నాణ్యమైన, నిర్వహణా సేవలను అందించేవిధంగా కాంట్రాక్టర్లను ఆదేశించాలని, సేవల్లో లోపాలు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వినియోగదారులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం, తప్పనిసరిగా నాణ్యమైన సేవలను అందించాలని వెండార్స్ ను జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణ్, జెడ్‌పి సిఇఓ సత్యనారాయణ, డిపిఓ శ్రీధర్ రాజా, వివిధ శాఖల అధికారులు, వెండార్స్ పాల్గొన్నారు.

శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను, ఇరుసుమాను వృక్షాలకు ఎమ్మెల్యే అదితి పూజలు

విశాలాంధ్ర-డెంకాడ: శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను, ఇరుసుమాను వృక్షాలను భూదేవి నుండి వేరు చేసే ప్రక్రియలో భాగంగా పెదతాడివాడలోని నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సుమారు గత 250 ఏళ్లుగా ఎంతో వైభవంగా జరుపుకుంటున్నామని, ప్రతి ఏడాది పూజారి కలలో కనిపించి అమ్మవారు సిరిమాను వృక్షాన్ని తెలపడం జరుగుతుందని, ఆ వృక్షాన్ని ప్రార్థించి ఈరోజు భూదేవి నుండి వేరు చేయడం జరుగుతుందన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం హయాంలో 2019 సం.లో శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందని, ఈసారి రాష్ట్ర పండుగగా జరుపుకుం టున్నామని ఈ సందర్భంగా తెలిపారు. శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ అక్టోబర్ 14 తొలేళ్ల ఉత్సవం, 15న సిరిమాను ఊరేగింపు జరుగుతుందని అన్నారు. గత ఏడాది శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంలో ఆయనకు శ్రీ పడితిఅల్లి అమ్మవారి పండుగ రోజు న బెయిల్ రావడం జరిగిందని, ఈ ఏడాది ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన రోజున అమ్మవారి పండుగ పందిరి రాట వేయడం జరిగిందని గుర్తు చేసారు, విజయనగరం ప్రజలను, రాష్ట్ర ప్రజలను శ్రీ పైడితల్లి అమ్మవారు ఎల్లప్పుడూ కాపాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు సకాలంలో ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

జిల్లా పశు సంవర్థక శాఖాధికారి డా.వైవి రమణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పెంపుడు జంతువుల నుంచి రేబీస్ వంటి వ్యాధులు సంక్రమించకుండా జంతు ప్రేమికులు, సంరక్షకులు అప్రమత్తంగా ఉండాలని, వాటికి సకాలంలో టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్థక శాఖాధికారి డా. వైవి రమణ సూచించారు. ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బహుళార్థ పశు వైద్యశాలలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మనికిష్టమైన జంతువుల నుంచి మనకు తెలియకుండానే రేబిస్, మెదడువాపు, బర్డ్ ఫ్లూ, ఎబోలా, ప్లేగు, ఆంత్రాక్స్ వంటి అనేక రకాల జూనోటిక్ వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ వైద్య పరీక్షలు చేయించాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. సంక్రమిత వ్యాధుల బారిన పడకుండా పరిశరాలను శుభ్రంగా ఉంచుకోవటంతో పాటు పెంపుడు జంతువులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం జంతు ప్రేమికులకు, సంరక్షలకులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త 1885లో రేబిస్ వ్యాధికి తొలిసారిగా వ్యాధి నిరోధక టీకా వేశారని, అది ఫలించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో వివిధ పెంపుడు జంతువులకు పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు, వ్యాక్సిన్ లు అందజేశారు. మూడు నెలల వయస్సు దాటిన 95 పెంపుడు కుక్కలు, పిల్లులకు ఉచితంగా రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. 2030 సంవత్సరం నాటికి ర్యాబీస్ వ్యాధి రహితముగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉప సంచాలకులు డా. జి. మహాలక్ష్మి, సహాయ సంచాలకులు డా. కె.వి. రమణ, డా. రాంప్రసాద్, డా. ధర్మారావు, డా. చక్రవర్తి, డా. కన్నం నాయుడు, డా. వేణుమాధవ్, పశువైద్యులు డా. మోహన్, పారా వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి డైవర్షన్ రాజకీయాలు

మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో చింతలవలస లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చంద్రబాబు పాపాపరిపాలను ప్రక్షాళన కొరకు ప్రేత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు దేవాలయంలో దర్శించుకుని టెంకాయ సమర్పించి నారు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయం బయట పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి చంద్రబాబు మంచి బుద్ధిని ప్రసాదించండి చంద్రబాబు నాయుడు అధికారం రావడానికి అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు అవి నెరవేర్చలేక తిరుపతి లడ్డూని తెరపై తీసుకు వచ్చారని జగన్మోహన్ రెడ్డి సిబిఐ ఎంక్వయిరీ కోరుకుంటే చంద్రబాబు నాయుడు మాత్రం సిట్ అంటున్నారని సిట్ అంటేనే చంద్రబాబు నాయుడు తప్పుడు ఆరోపణలు చేసినట్లు అర్థమని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో స్థిరత్వం లేవని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారం బెడిసి కొట్టడంతో, దాన్నుంచి డైవర్ట్ చేసేందుకు సీఎం చంద్రబాబు చేసిన మరో కుతంత్రమే తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాలనే కొత్త వాదన. అందులో భాగంగా మొన్నటి నుంచి ఎల్లో మీడియాలో వాళ్లు చేస్తున్న హడావిడి, తిరుపతి వేదికగా పార్టీలు చేస్తున్న డ్రామా లు, ప్రకటనలు హంగామా అం తా ఇంతా కాదు. అందుకే తిరుపతి లడ్డూ విషయంలో చంద్రబాబు పాపాలను ఎండగట్టడంతో పాటు, అన్ని వాస్తవాలను జగన్ తేటతెల్లం చేశారు. అన్నారు. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ ఇలా డైవర్షన్ రాజకీయాలతో ఎదుర్కోలేరని మీరు ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని కాబట్టి వైసీపీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని కోరారు ఈ కార్యక్రమంలో డెంకాడ మండల వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు నెల్లిమర్ల మండల జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు పూసపాటిరేగ మండలపార్టీ ప్రెసిడెంట్ పతివాడ అప్పలనాయుడు భోగాపురం ఎం పి పి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి పూసపాటిరేగ ఎం పి పి ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ప్రతినిధి మహంతి జనార్దన్ , జడ్పీటీసీ ప్రతినిధి బడ్డుకొండ చిన్న నగర పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ చిక్కాల సాంబ రొంగలి కనక సింహాచల లక్ష్మి నారాయణ యువజన అధ్యక్షులు సుందర హరీష్ సత్యనారాయణ వైకుంఠం చంటి రాజు పడాల శ్రీను నగర పంచాయతి వైస్ చైర్మన్ లు సర్పంచ్ లు, ఎం పి టి సి లు, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం వ్యాయామంతో గుండె ను పరిరక్షించుకోవాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: నిత్యం వ్యాయామంతో గుండె ను పరిరక్షించుకొని పది కాలాలపాటు జీవించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల మెడికవర్ ఆసుపత్రి విజయనగరంలో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ శరీర అవయవాలలో అత్యంత ప్రధానమైన గుండె పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని సూచించారు. ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, నడక కు ప్రాధాన్యతనిచ్చేవారికి ఆరోగ్యం సొంతం అవుతుందని పేర్కొన్నారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గుండె జబ్బులు అధికమవుతున్నాయని, ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారికి హార్ట్ ఎటాక్ లు వస్తే ప్రస్తుతం 20 ఏళ్ల వారికే రావడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ముఖ్యంగా మానసిక ఒత్తిడికి గురి కావడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయని, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడం కూడా గుండె జబ్బులకు కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. కోట వద్ద ప్రారంభమైన ర్యాలీ మూడు లాంతర్లు, గంట స్తంభం, బాలాజీ జంక్షన్ మీదుగా తిరుమల మెడికవర్ ఆసుపత్రి కి చేరుకుంది. డాక్టర్ తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో గైనకాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శాంతి, కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ శరత్ కుమార్ పాత్ర, డాక్టర్ బి రవికుమార్, డాక్టర్ జి.వాసుబాబు, డాక్టర్ ఆర్.వి.దుర్గాప్రసాద్, ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎస్.మల్లి ఖార్జునరావు, డాక్టర్ భట్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు వినతి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రంగరాజు



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : క్లాప్ వెహికల్ డ్రైవర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ స్వచ్ఛాంధ్ర క్లాప్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం నగరంలో మున్సిపల్ కార్యాలయం, బాలాజీ జంక్షన్ వద్ద ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు మాట్లాడుతూ. క్లాప్ డ్రైవర్లతో చాకిరీ చేయించుకుంటూ, జీతాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ జీఓ ప్రకారం రూ. 18,500 జీతం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, పది వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం అన్యాయమని వాపోయారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదు పాయాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని ఎడల ఈ నెల 30 నుంచి సమ్మె చేపట్టక తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ పొడుగు. రామకృష్ణ, పొడుగు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు, క్లాప్ వెహికల్ డ్రైవర్లు పాల్గొన్నారు.

సీతంలో ఘనంగా జరిగినపరిచయ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో"పరిచయ్" ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ-గురజాడ విజయనగరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జె. నాగరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కు ఒక కల ఉండాలని, దాన్ని సాధించడానికి కష్టపడే మనస్తత్వం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా స్విగ్గి సీఈఓ శ్రీ హర్ష మోజెటి విజయగాథను ఆయన వివరించారు. అలాగే ఇంజనీరింగ్‌లోని అన్ని ప్రోగ్రామ్స్‌కు సమాన ప్రాముఖ్యత ఉందని, మీరు భవిష్యత్తులో ఉద్యోగార్థులుగా కాక ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని ఆయన విద్యార్థులను కోరారు. సత్య విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, సీనియర్ విద్యార్థులందరూ అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ప్రశంసించారు. ఫ్రెషర్స్ అందరూ తమ చదువుపై దృష్టి సారించి గొప్ప విజయం సాధించాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులందరికీ ప్లేస్‌మెంట్‌లకు భరోసా ఇవ్వగలమని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి.రామమూర్తి, విద్యార్థులు అన్ని విధాలుగా కృషి చేసి కళాశాలకు, తల్లిదండ్రులకు మరియు దేశానికి కీర్తిని తీసుకురావాలని సూచించారు. ప్రథమ సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు నూతన విషయాలు తెలుసు కోవడానికి ఎక్కువ సమయం గడపాలని, ఆన్‌లైన్ కోర్సులతో తమ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి, పద విశ్లేషకుడు ఆర్.ఉగ్ర నరసింహం, కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందించారు. కార్యక్రమంలో అత్యంత ఆకర్షణీయమైనసాంస్కృతిక ప్రదర్శనలు, అనేకరకాల వినోదభరితమైన కార్యక్రమాలు, మంత్రముగ్ధులను చేసే నృత్య ప్రదర్శనలు, శ్రావ్యమైన సంగీత ప్రదర్శనలు, ఆకర్షణీయమైన స్కిట్‌లు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి, పండుగ వాతావరణాన్ని కలిగించాయి.

ధ్వజస్తంభం ప్రతిష్ఠకు హాజరైన ఎమ్మెల్సీ సురేష్‌బాబు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో ధర్మకర్త, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి అట్టాడ కృష్ణ, వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు దవళ లక్ష్మణరావు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

హౌసింగ్ పిడి గా పి.కూర్మినాయుడు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-విజయనగరం: హౌసింగ్ పిడిగా పొన్నాడ కూర్మినాయుడు బాధ్యతలు స్వీకరించారు. కోనసీమ జిల్లాలో పిడి గా పని చేస్తూ బదిలీ పై జిల్లాకు వచ్చారు. ఎఫ్.ఏ.సి పి.డి గా ఉన్న శ్రీనివాస రావు నుండి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కూడా జిల్లాలో పిడి గా కూర్మినాయుడు పని చేశారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం విధులలో చేరారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

సిఐ వివిఎస్ మూర్తి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలం పోతనపల్లి గ్రామంలోఉన్న సాయి రంగ పాలిటెక్నిక్ కళాశాల యందు సంకల్పం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ వివిఎస్ మూర్తి హాజరయ్యారు విద్యార్థిని విద్యార్థులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు అందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటీ డ్రగ్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు బాల్యం నుండి మంచి బుద్ధులను అలవరచు చేసుకోవాలని చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు మరియు మత్తు పదార్థాలు ద్వారా కలిగే దుష్ప్రభావాలను తెలియజేసి విద్యార్థులలో డ్రగ్స్ వాడితే వచ్చే అనారోగ్య సమస్యలను తెలియజేసి విద్యార్థిని విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మూర్తి తో పాటు కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

స్ఫూర్తిదాత భగత్‌సింగ్ ఆశయ సాధనకై ఐక్య పోరాలకు సిద్ధంకండి

ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి, వ్యతిరేక విధానాల పైన అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట అప్పన్న పిలుపునిచ్చారు. పట్టణంలో ఉన్న కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో అఖిలభారత విద్యార్థి యువజన సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూఅతి చిన్న వయసులోనే భారతదేశ ప్రజల విముక్తి కోసం ఆనాడు అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ కిశోరాలు దేశ కోసం ప్రాణత్యాగం చేశారని. 23 మార్చి 1931న భగత్ సింగ్‌తో పాటు ఆయన సహచరులు రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్‌లను లాహెూర్‌లో ఉరి తీయడం జరిగిందన్నారు. 12 ఏళ్ల వయసులో బ్రిటీష్ ప్రభుత్వం దేశ ప్రజలను బానిసలు విముక్తి కోసం పాలకులపై కసి ఉరకలేస్తున్న యవ్వనాన్ని భగత్ సింగ్ దేశానికి అంకితం చేశారన్నారు. 12 ఏళ్ల వయసులోనే జలియన్ వాలాబాగ్ దారుణాలను చూసి భగత్‌సింగ్ రగిలిపోయాడు. సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులపై కసి పెంచు కున్నాడు. 14 ఏళ్ల ప్రాయంలోనే మహాత్ముడి పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలోకి దూకాడు. గాంధీ సహాయనిరాకరణ ఉద్యమాన్ని అకస్మాత్తుగా నిలిపేయడం భగత్‌సింగ్‌కు నచ్చలేదని అందుకే తన పంథాలోనే పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. తనకు నచ్చే వేదికలను వెదుక్కున్నాడు. యుక్త వయస్సులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ అరాజకవాదం సామ్యవాద మంనకం ఆకర్షితుడయ్యాడని ఈ సందర్భంగా కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్నటువంటి విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మత ద్వేషాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి శ్రావణ్ కుమార్ ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎస్ ప్రసాద్ రావు. ఏఐవైఎఫ్ బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి బి తులసి పలువురు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన దాట్ల కీర్తి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా విజయనగరం రెవిన్యూ డివిజనల్ గా నియమితులైన దాట్ల కీర్తి శనివారం తమ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఆమె ఇక్కడ జిల్లా బి.సి.సంక్షేమాధికారిగా పనిచేశారు. వి.ఎం.ఆర్.డి.ఏ.లో కార్యదర్శిగా చేస్తూ ఇటీవల బదిలీపై ఇక్కడకు వచ్చారు.

గొప్ప దేశ భక్తుడు భగత్‌సింగ్

ఘన నివాళులర్పించిన ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి జి.అగ్రహారం ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక కొన్నత పాఠశాల ఆవరణలో విప్లవ విరుదు స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ 118 జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జగన్నాథం ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ భగత్ సింగ్ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు . జగన్నాథం మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ ప్రావిన్స్ లో జన్మించాడు అన్నారు. భగత్ సింగ్ కుటుంబం స్వాతంత్ర్యపోరాటంలో చాలా చురుకుగా పాల్గొనేవారన్నారు. భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డిరమణ మాట్లాడుతూ నేటి యువత విద్యార్థులు భగత్‌సింగ్ గురించి తెలుసుకోవాలని భగత్ సింగ్ దేశం కోసం ప్రాణత్యాగం చేసారని ఆయన అన్నారు. అనంతరం లిఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ భగత్‌సింగ్ వేషధారణలో విద్యార్థులకు స్ఫూర్తినింపారు. కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రైతులకు ఘోర వైఫల్యం

మీడియా సమావేశంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసినాయుడు

విశాలాంధ్ర-గుర్ల: కూటమి పాలనలో నాయకులు ఘోర వైఫల్యం చెందారని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు విమర్శించారు. శనివారం మీడియా సమావేశం నిర్వహించి. వారు మాట్లాడుతూ రైతులు, ఇలా అన్నివర్గాల వారికి ఎన్నో హామీలు ఇచ్చి. అమలుచేయడాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువుల అందించడంలో పూర్తిగా వైఫల్యం అయ్యిందన్నారు. ఎరువులు గురించి రైతులు పక్క జిల్లాలకు, పక్క మండలాలకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దళారులు ఆటోలతో గ్రామాలకు తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోయారు. 2019లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధితులు చేపట్టిన వంద రోజుల్లో 87 శాతం హామీలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అప్పట్లో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు పూర్తిస్థాయిలో ఉండేవని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్ వచ్చిన రైతులకు రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) పెట్టుబడి సాయం రైతులు ఖాతాలో జమ కాలేదన్నారు. ఎక్కడ ఎన్నికలహామీలు అమలుచేయాలని ప్రజలు నిలదీస్తారని భావంతో రోజుకో దుష్ప్రసారం ప్రజలదృష్టి మళ్లించినందుకు ప్రయత్నిస్తారని ధ్వజమెత్తారు.

లెండి కు అవార్డు ల పంట

ఏఐసీటీఈ ఎడ్యుస్కిల్స్ వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు

ఆల్-ఇండియా 2వ ర్యాంక్

విశాలాంధ్ర-డెంకాడ: జొన్నాడ ప్రతిష్టాత్మక ఎసిట్ ఎడ్యుస్కిల్స్ వర్చు వల్ ఇంటర్న్‌షిప్స్‌లో ఆల్-ఇండియా 2వ ర్యాంక్ సాధించడం ద్వారా లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఒక స్మారక మైలురాయిని సాధించి విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు మరియు అభివృద్ధికి అసమానమైన అవకాశాలను అందించడంలో సంస్థ యొక్క అంకితభావానికి నిదర్శనంగా ఈ అవార్డు వచ్చింది. మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి సుభాన్ సర్కార్, ఎఐసిటిఇ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సీతారాం వారి నుండి నిన్న ఢిల్లీ లో ఈ అవార్డును వైస్ చైర్మన్ శ్రీ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ కె. శివరామకృష్ణ, సెక్రటరీ డాక్టర్ వి.వి.రామారెడ్డి, ప్రిన్సిపల్, డీన్ ప్లేస్‌మెంట్స్ జి. ప్రకాష్ బాబు తీసుకున్నారు. ఈ గుర్తింపు స్కిల్స్ అందించే వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లలో లెండి విద్యార్థులు చూపిన అత్యుత్తమ ప్రతిభకు ప్రత్యక్ష ఫలితం. ఇన్నోవేషన్, ఎక్సలెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్కృతిని పెంపొందించడంలో సంస్థ నిబద్ధత విద్యార్థుల పనితీరును జాతీయ వేదికపై ఆవిష్కరించేలా చేసింది. పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలు, విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడంలో అచంచలమైన దృష్టిని ధృవీకరిస్తూ ఈ గౌరవ ప్రదమైన అవార్డును అందుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ వివి రామారెడ్డి అన్నారు. మా ప్లేసిమెంట్ సెల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థుల అవిశ్రాంత కృషి ఈ విజయం సాధ్యమయ్యేలా చేసిందని అయన అన్నారు. అదనంగా గూగుల్ ఫారమ్ డెవలపర్స్ ఎడ్యుకేటర్ ఎక్సలెన్స్ అవార్డును సి ఎస్ సి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి సత్యశ్రీ జూనిపర్ నెట్‌వర్క్స్‌కు ఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.వై.ఎస్.ఎన్ సుదీర్ ఎడ్యుకేటర్ ఎక్సలెన్స్ అవార్డును, సి ఎస్ ఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. అంజి రెడ్డి మరియు మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ రామకృష్ణ జి-సెల్లార్ ఎడ్యుకేటర్ ఎక్సలెన్స్ అవార్డును, మైక్రోచిప్ ఎడ్యుకేషనల్ ఎక్సెన్స అవార్డ్ ను ఈసీఈ అసిస్ట ప్రొఫెసర్ సురేష్ అందుకుని తద్వారా. సౌత్ సెంట్రల్ జోన్‌లో ఇన్‌స్టిట్యూషన్‌ను బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌గా నిలబెట్టారు. స్కిల్స్ వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవం మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం ద్వారా అకాడెమియా పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుని, 1.8 లక్షల మంది విద్యార్థులు సముచిత పరిశ్రమ నైపుణ్యాలలో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లను పూర్తికి దోహదపడుతుంది. నేటి వేగవంతమైన సాంకేతిక ప్రకృతి దృశ్యంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడంలో ఈ ప్రక్రియ దోహద పడుతుంది అన్నారు.

రామతీర్థంలో ప్రాయశ్చిత్త పరిహార శాంతిహోమం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఎన్డీయే కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో శనివారం ప్రాయశ్చిత్త పరిహార శాంతిహోమం ఘనంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదం అపవిత్రమైందనే కారణంతో ఈ శాంతిహోమం జరిపించారు. దేవస్థానం పరిధిలోని కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు, వైదిక సిబ్బంది మొదట విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, స్నపన తిరుమంజనం, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైభవంగా శాంతిహోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టీడీపీ నాయకులు కంది చంద్రశేఖర్, సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, మహంతి చిన్నంనాయుడు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ పాల్గొన్నారు.

తిరుమల లడ్డు ప్రసాదం పై సీఎం చంద్రబాబు దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండించండి

ఉమ్మడి విజయనగరం వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను

వైసీపీ శ్రేణులతో చీపురుపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదిం చాలని కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఉమ్మడి విజయనగరం వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలిపారు. శ్రీవారి లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని.. చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడని ప్రార్థించామన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం ఉదయం చీపురుపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసెంబ్లీ పరిధిలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. పూజల అనంతరం దేవాలయం బయట ఉమ్మడి విజయనగరం వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడు కుంటున్నారని మండిపడ్డారు. చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇందులో జనసేన, బీజేపీ భాగస్వాములు కావడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు ఘోర అపచారం చేసిన నేపథ్యంలో స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసి నట్లు తెలిపారు. రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు. పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తిరుమల శ్రీవారిని చంద్రబాబు వాడుకున్నారని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకట్ నరసింహ జడ్పిటిసి వలి రెడ్డి శిరీష కేవీ సూర్యనారాయణ రాజు గరుడ జడ్పిటిసి వాకాడు శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణమనాయుడు మాజీ జెడ్పిటిసి మీసాల వరహాల నాయుడు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్వి రమణ రాజు మాజీ ఎంపీపీ సీర అప్పలనాయుడు ఇప్పుడు ఆనందం వల్లి రెడ్డి శ్రీనివాస్ నాయుడు తాడే వేణు గోపాలరావు గరివిడి గుర్ల మెరకముడిదాం చీపురుపల్లి మండలాల నుంచి పలు గ్రామాల గ్రామస్థాయి నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో....

బొబ్బిలి: చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో గల స్వామివారి వీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు నియోజకవర్గ వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలుతో కలిసి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి ఆలయ ప్రాంగణంలో వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అబద్దాలాడి దుష్ప్ర చారాలు చేయడాన్నిబొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేయడంలో సీఎం చంద్రబాబు దిట్ట అని ఆరోపణ చేశారు.ఈ కేసును సీబీఐ వారికి అప్పగించి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు వివాదంపై వైసీపీ శ్రేణులు పూజలు

గజపతినగరం: గజపతినగరం నియోజక వర్గ కేంద్రంలో శనివారం స్థానిక బజార్ సెంటర్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గజపతినగరం మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య పూజలు నిర్వహించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని భగవంతున్ని కోరారు. తిరుమలలో వెయ్యికాళ్ల మండపం చంద్రబాబు కూల్చి వేశారని అదేవిధంగా విజయవాడలో పలు దేవాలయాలు కూల్చివేశాలని టిడిపి ప్రభుత్వం తిరుమలను అపవిత్రం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు వైసీపీ నాయకులు మండల సురేష్ కరణం ఆదినారాయణ బెల్లాన త్రినాధ రావు కర్రి రాము నాయుడు గేదెల ఈశ్వరరావు లంక గణేష్ గంట్యాడ పైడిప్పు నాయుడు కర్రీ నానాజీ ఎంపీటీసీ కర్రీ కళావతి తదితరులు పాల్గొన్నారు.

దేవునితో రాజకీయం చేయడం దారుణం

జామి: ప్రపంచ దేశాలలో పేరెన్నిక గన్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి పేరుతో రాజకీయాలు చేయడం చంద్ర బాబుకు తగదని, ఇది అత్యంత దారుణమైన పరిస్థితి అని వైసీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ అన్నారు. తిరుమల లడ్డూపై కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేయడంతో చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం మండలంలోని వైసీపీ నేతలంతా కలిసి కుమరాంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నేతలంతా కలిసి స్వామి వారికి ప్రదక్షణలు చేసి పూజలు నిర్వహించి అనంతరం ఆవరణలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ అధినేత జగన్‌మోహనరెడ్డిని ఎదుర్కొనలేక చివరకు హిందువులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ కల్తీ అయిందని తప్పుడు ఆరోపణలు చేసారని అన్నారు. ఈవాఖ్యలతో అందరి మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఇంతటి నీచరాజకీయానికి పాల్పడడం చూసి ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. వెంటనే చంద్రబాబు తన తప్పును తెలుసుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని క్షమించాలని కోరాలన్నారు. రాజకీయాల్లో ఎంతో అపారఅనుభవం అని చెబుతున్న చంద్రబాబు ఇటువంటి కుటి రాజకీయాలు చెయ్యొచ్చా.. అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ, సీనియర్ నేతలు సంజీవి, సత్యాజీ, చలుమూరి సత్యారావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నేతలు పాల్గొన్నారు.

రాజాంలో ప్రత్యేక పూజలు చేసిన వైసిపి నాయకులు

రాజాం: శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ రాజాం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ నేతలు రాజాం పట్టణంలో అంతకాపల్లి మొగిలివలస శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.రాజాం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం ఇన్చార్జి డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో అంతకాపల్లి మొగిలివలస శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నాలుగు మండలాలు ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాలు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో స్పోర్ట్స్ సెర్మనీని సందర్శించిన డిఎస్పీ శ్రీనివాసులు, సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : చదువుల్లోనూ ర్యాంకుల్లోనే కాదు, ఆట, పాటల్లో కూడా తామే ముందు అంటూ, స్థానిక చైతన్య పాఠశాల యాజమాన్యం ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఇండోర్ ఔట్ డోర్ ఆటల ప్రారంభం వేడుకలు మొదలుకొని ముగింపు వేడుకలు వరకు పది రోజులపాటు ఏ కార్పొరేట్ విద్యా విధానంలో లేని విధంగా, అత్యంత అద్భుతంగా, అంగరంగ వైభవంగా స్పోర్ట్స్ శర్మినీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలలో విద్యార్థులందరూ పాల్గొని క్రికెట్, వాలీబాల్ , బ్యాట్మెంటన్, రన్నింగ్, షార్ట్‌పుట్, మొదలుగు ఎన్నో క్రీడలలో పాల్గొని వారి ప్రతిభను కనపరిచారు.ఈ క్రీడా సెర్మిని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి.శ్రీనివాస్ రావ్, పట్టణ సీఐ , కె నతిష్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక ప్రతిభ కనబరచాలని క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసానికి ఉపయోగ పడతాయని అన్నారు. కార్పొరేట్ విద్యావ్యవస్థలలో ఆటలకు ప్రాధాన్యము లేని ఈ రోజుల్లో చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా ఎంతో గొప్ప విషయమని విద్యార్థులు సద్విని చేసుకోవాలని వారు కోరారు. శ్రీ చైతన్య యజమాన్యాన్నికొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కోట మురళీధర్ మాట్లాడు తూ ఆరోగ్యకరమైన శరీరానికి ఆటలు ఎంతో అవసరమని, ఆరోగ్యకరమైన శరీరములోని ఆరోగ్యకరమైన మనసు ఉంటుందని, ఆరోగ్యకరమైన మనసులో నుంచి మాత్రమే అద్భుతమైన ఆలోచనలు ఆవిష్కృతమై దేశ అభివృద్ధికి భాసటగా నిలుస్తాయని, ఈ విషయాన్ని గుర్తిరిగే శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఉంటామని, విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి అవసరమైన చదువులతో పాటు శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన ఆటలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నామని, స్పోర్ట్స్ మీట్ విజయవంతంలో తమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులైన, గంటా శంకర్రావు, చంద్రారావు,సోమేష్ ల కృషి చాలా గొప్పదని, విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించి తమ బంగారు భవితను ఉన్నతంగా నిర్మించుకోవాలని విద్యార్థులు ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గోన చంద్రశేఖర్, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, సి ఇన్చార్జ్ ప్రసాద్, సహాయక డీన్ పాదాల నాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న పాఠశాల యావత్ సిబ్బందిని విద్యార్థులను, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం సురేష్ రీజనల్ ఇన్చార్జ్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ బాలరాజు వెంకటరమణ అభినందనలు తెలిపారు.

పైడితల్లమ్మ సిరిమాను చెట్టు ఊరేగింపు

విశాలాంధ్ర-డెంకాడ: శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను ఇరుసుమాను వృక్షాలను భూదేవి నుండి వేరు చేసే ప్రక్రియలో భాగంగా పెదతాడవాడిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లి అమ్మవారి జాతర ప్రధాన ఘట్టమైన సినిమాను సంబరాన్ని లక్షలాదిమంది తిలకిస్తారు. ఈ సంబరం ఎప్పుడో ఎప్పుడని అని ఎదురుచూస్తూ ఉంటారు. అంతటి మహిమగల పైడిమాంబ సిరిమాను వృక్షము ప్రతి ఏడాది పూజారి కలలో కనిపించి అమ్మవారు సినిమాను వృక్షాన్ని తెలపడం జరుగుతుందని ఆ వృక్షాన్ని ప్రార్థించి ఈరోజు భూదేవి నుండి వేరు చేయడం జరుగుతుందని ఈ ఏడాది డెంకాడ మండలం, పెద్దతాడివాడ గ్రామంలో మజ్జి అప్పారావు కు చెందిన కల్లాల్లో సాక్షాత్కరించింది. శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి గజపతి రాజు, విజయనగరం ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల, విజయనగరం,మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, కోలగట్లవీరభద్ర స్వామి, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు, విజయనగరం మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి, స్థానిక ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, గ్రామ పెద్దలు చిరంజీవి రాజు, చింతపల్లి రామ్మూర్తి, కరు మజ్జి త్రినాధరావు, బుగత రమణ, భక్తులు దేవస్థానం ఈవో ప్రసాదరావు, పూజారి బంటుపల్లి వెంకట్రావు, దేవస్థానం పాలకమండలి సభ్యులు, పైడిమాంబ దీక్షాపరులు, భక్తులు పవిత్రమైన ఈ వృక్షానికి అఖండఅర్చనలునిర్వహించారు. మేళ తాళాల మధ్య పసుపు కుంకాలు సమర్పించి వృక్షాలను ఆరాధించారు. వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికే, వేద పండితుల మంత్రోపర్చనల మధ్య గొడ్డలి తాకిడితో ఆ వృక్షాన్ని మానుగా మలిచే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టారు. అలాగే పక్కనే సాక్షాత్కారమైన ఇరుసుమానుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. జై పైడిమాంబ నినాదాలతో ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ విజయనగరం పైడిమాంబ మా నియోజకవర్గమైన పెద తాడి వాడి గ్రామంలో కలలోకి వచ్చి సిరిమాను చెట్టు సాక్షాత్కరించడం ఎక్కడ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సుమారు 15 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. విజయనగరంఎమ్మెల్యే అతిథిగజపతి రాజు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సహకారంతో పైడితల్లమ్మ పండగ ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి ఏట సిరిమాను ఉత్సవం ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరుగుతుందని సిరిమానుకు సంబంధించిన ఈ వృక్షాలను గుర్తించడం వాటిని ప్రత్యేక పూజలతో మానుగా మలచడం వంటి ప్రక్రియలు ఎంతో ఆనందోత్సవాల మధ్య జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాగే భోగాపురం సిఐ రామకృష్ణ, స్థానిక ఎస్సై సన్యాసినాయుడు, ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. సిరిమాను తరలించే సమయంలో భక్తులు జై పైడిమాంబ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంఆధ్యాంతము భక్తితో పరవశించారు.

అన్న క్యాంటీన్ ను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం గోషా హాస్పిటల్ వద్ద త్వరలో మరో అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య వెల్లడించారు. ఈ మేరకు అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను ఆయన శనివారం పరిశీలించారు. గోషాసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్ స్థితిగతులపై ఈరోజు ఇంజనీరింగ్ అధికారులతో గమనించారు. దాదాపుగా పూర్తిగా కావచ్చిన అన్నా కాంటీన్ త్వరలోనే ప్రారంభం కానున్నదని వెల్లడించారు. అన్నా క్యాంటీన్ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఎక్కడా వ్యర్థపదార్థాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన ఆహారం అందించడమే అన్నాకేంటిన్ల ఉద్దేశమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలో ఇప్పటికే రెండు అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఒకటి, విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఒక అన్నా క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలో మూడో క్యాంటీన్ గోషాసుపత్రిలో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఈరోజు పెద్ద తాడివాడ నుండి హుకుంపేట వరకు తరలించే సిరిమాను ప్రక్రియకు అడ్డంకులు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రహదారి పాక్షిక మరమ్మత్తులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ కే శ్రీనివాసరావు, డి ఈ రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోట చరిత్ర ఘనంగా భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు కొనియాడారు. చరిత్ర ఉపన్యాసకులు చల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్ అస్తమించిన బ్రిటీస సామ్రాజ్యానికి ఎదురు తిరిగిన ధీరుడు అని స్వతంత్ర సమరయోధుడని చిన్నవయసులోనే యువతకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తిని తన జీవితాన్ని స్వతంత్ర సమరానికే ప్రాణత్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు ఎన్సీసీ కేర్ టేకర్ ఎస్కే వలి ఖాన్ ఎన్ఎస్ఎస్ పిఓ పి భాస్కర్ డాక్టర్ జి ఈరన్న చల్లా శ్రీనివాసరావు లక్ష్మణ్ రామకృష్ణ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

అక్టోబర్ 1 నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర- చీపురుపల్లి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అక్టోబర్ 1వ తేదీ నుండి జరగబోయే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చేయా లని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. చీపురుపల్లిలో జరిగిన చీపురుపల్లి నియోజకవర్గస్థాయి క్లస్టర్ ఇంచార్జ్ మండల స్థాయి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంచేయుటకు ముందుగా క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇన్చార్జిలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగిందన్నారు. క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు అందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి కార్యకర్తలందరికి సభ్యత్వం ఆవశ్యకత, ప్రయోజనాలపై కార్యకర్తలకుఅవగాహన కల్పించాలన్నారు.. అలాగే 5 లక్షల బీమా గురించి సవివరంగా వివరించాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేయాల్సింది అని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా ఉండే విధంగా తీర్చి దిద్దుతారన్నారు. కార్యక్రమంలో రౌతు కామునాయుడు ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు తాడే సన్యాసి నాయుడు విన్నే సన్యాసినాయుడు కోట్ల మోతిలాల్ నాయుడు తిరుమలరాజు కిరణ్ కుమార్, రెడ్డి గోవింద నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం నాలుగు మండలాలా వివిధా హోదాల్లో ఉన్నా ముఖ్య నాయకులు, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యుక్త వయసులోనే మంచి ఆహారం తీసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా విజయనగరం ఐసిడి ఎస్ 5వ సెక్టార్ పరిధిలో ఉన్న బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు పోషణ్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ సెక్టార్ కార్యకర్తలు అందరికీ కిషోర్ ఈ బాలికలకు సఖిగ్రూప్ సమావేశాలు నిర్వహించాలని యుక్తవయసులోనే మంచి ఆహారం తీసుకోవాలని బాల్యవివాహాలను నిరోధించాలి బాల్యవాలు వచ్చే అనర్థాల వల్ల తల్లితండ్రులకు వివరించాలన్నారు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేలా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పిల్లలకి ఇవ్వాలని, ఆరు నెలలు దాటిన పిల్లలకురెండు సంవత్సరాల వరకు తల్లిపాలుతోపాటు అదనపు ఆహారాన్ని అందించాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా మంచి పెరుగుదలతో చురుకుగా ఉంటారని చెప్పారు. ఈ కాలాన్ని వెయ్యి రోజుల సంరక్షణ అంటారని తెలిపారు. రక్తహీనత లేకుండా పౌష్టిక ఆహారం మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందరూ సక్రమంగా వినియో గించుకోవాలని అంగన్వాడి కేంద్రాలను సకాలంలో తెరిచి పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహించి పిల్లలందరికీ కేంద్రంలో రుచికరమైన భోజనం అందించాలన్నారు ప్రతినెల 5వ తేదీన పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించాలన్నారు అంగన్వాడి కేంద్రాల్లో హాజరు శాతం పెంచేవిధంగా కార్యకర్తలు ఆయాలు కృషిచేయాలన్నారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

ఉరివేసుకుని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలో కొప్పెర్ల గ్రామానికి చెందిన లంకలపల్లి దుర్గారావు, తండ్రి సచ్చిమప్పుడు(39) సిపిఎఫ్ కంపెనీలో ఎన్.ఎం.ఆర్ గా పనిచేయుచున్నాడు. శుక్రవారం రాత్రి తన ఇంట్లో ఫ్యాన్కు చీరతో ఉరేసుకుని చనిపోయాడు. భార్య స్థానికులు ఇచ్చిన వివరాల ప్రకారం స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.